# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 281 (కాంప్లిమెంటరీ కాపీ) 24-6 - 2024 పేజీలు : 14

Digital Edition


# త్వరలో ... క్యాబినెట్ విస్తరణ



- కసరత్తు చేస్తున్న రాష్ట్ర నాయకత్వం
- హై కమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే ముహూర్తం ఖరారు
- నేను ఢిల్లీకి వెళ్ళనున్న సీఎం రేవంత్ రెడ్డి
- ప్రస్తుతం క్యాబినెట్లో 11మంది మంత్రులు
- మరో ఆరు శాఖల భర్తీకి కసరత్తు
- కీలక నేతలకు మంత్రివర్గంలో చోటు!
- మంత్రి పదవులు ఆశిస్తున్న టీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు
- నాలుగు ఉమ్మడి జిల్లాల నుంచి లేని మంత్రులు
- నాలుగు జిల్లాలకు మంత్రులు కేటాయించే ఛాన్స్

త్వరలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే రాష్ట్ర నాయకత్వం ఆ దిశగా కసరత్తు చేస్తుండగా... హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే ముహూర్తం ఖరారు చేస్తారని తెలుస్తోంది.

తెలంగాణ కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధమవుతోంది. ఆ దిశగా సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. జూలై మొదటి వారంలోనే విస్తరణకు ముహూర్తం ఖరారైనట్లు సమాచారం. హైకమాండ్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే అడుగు ముందుపడనుంది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. కేబినెట్ విస్తరణతో పాటు నామినేటెడ్ పోస్టుల అంశంపై ఢిల్లీ పెద్దలతో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది.



గతేడాది డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం చేపట్టింది. ఇదే రోజు హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రస్తుత కేబినెట్ లో 11 మంది మంత్రులు ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిపి ఈ సంఖ్య 12గా ఉంది. మరో ఆరు ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది. వీటి కోసం పలువురు నేతలు చాలా రోజులుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత... కీలక నేతలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించారు. ఆ తర్వాత ఖాళీలను కూడా మిగితాది 2లో...




## సీఎం అంటే కటింగ్ మాస్టరా..?

# కొత్త నిర్వచనమా..?

### రేవంత్‌ను ప్రశ్నించిన కేటీఆర్

- ప్రతి పథకంలో లబ్ధిదారుల సంఖ్యకు కోతపెట్టడమే లక్ష్యమా..?
- సీఎం అనే పదానికి ఇదే సరికొత్త నిర్వచనమా?
- నాడు పరుగు పరుగున వెళ్లి రైతులను లోన్ తెచ్చుకోమన్నారు
- నేడు రూ.2లక్షల రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు
- రూ.39వేలకోట్లు.. ఇప్పుడు రూ.31వేలకోట్లకు కటింగ్ పెట్టి కుదించారు
- పాసుబుక్కులు లేవనే నెపంతో లక్షల మందికి శఠగోపం పెట్టే కుటిల ప్రయత్నం చేస్తే సహించం
- లక్షల మందికి మొండిచెయ్యిచ్చే కుతంత్రం చేస్తే భరించం : కేటీఆర్

సీఎం అంటే కటింగ్ మాస్టరా? అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. ప్రతి పథకంలో లబ్ధిదారుల సంఖ్యకు కోతపెట్టడమే లక్ష్యమా..? సీఎం అనే పదానికి ఇదే సరికొత్త నిర్వచనమా? అంటూ సోషల్ మీడియా వేదికగా నిలదీశారు. నాడు పరుగు పరుగున వెళ్లి రైతులను లోన్ తెచ్చుకోమన్నారని.. నేడు రూ.2లక్షల రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు పెడుతున్నారని విమర్శించారు. రూ.39వేలకోట్లు.. ఇప్పుడు రూ.31వేలకోట్లకు కటింగ్ పెట్టి కుదించారన్నారు. పాసుబుక్కులు లేవనే నెపంతో లక్షల మందికి శఠగోపం పెట్టే కుటిల ప్రయత్నం చేస్తే సహించమన్నారు. రేషన్ కార్డు సాకు చూపి.. లక్షల మందికి మొండిచెయ్యిచ్చే కుతంత్రం చేస్తే భరించమన్నారు.

## గల్లీ ఫైటర్ కాదు.. కుంభస్థలాన్ని కొడతా

# ఈటల ఆన్ ఫైర్..!

- బీజేపీ అధ్యక్షుడి పదవిపై ఈటల రాజేందర్ సంచలన ప్రకటన..
- రాజాసింగ్‌కు స్ట్రాంగ్ కౌంటర్..!?
- రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై ఈటల రాజేందర్ ఘాటు స్పందన




# మాటిస్తే.. నెరవేరుస్తాం..

- ఒకే విడతలో రైతు రుణమాఫీ చారిత్రాత్మకం...
- రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే రేవంత్ అన్న తపన..
- రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయానికి ధన్యవాదాలు..
- ముఖ్యమంత్రి, మంత్రివర్గ చిత్రపటానికి పాలాభిషేకం..
- కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల సంక్షేమం.. : నీలం మధు..






# పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య కన్నుమూత

పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. ఆదివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. సకిని రామచంద్రయ్య మిగితాది 2లో...

## నయా ట్రెండ్!




# మీకోసమే బ్లాక్ బుక్ రెడీ చేశా

- అధికారుల పేర్లు రిజిస్టర్ చేస్తున్నాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వార్నింగ్



బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇష్టారాజ్యంగా వ్యవహరించే అధికారుల పేర్లను బ్లాక్ బుక్ లో రిజిస్టర్ చేస్తున్నామని అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రొటోకాల్ ప్రకారం అధికారులు నడుచుకోవటం లేదని... ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్ లో మిగితాది 2లో...

## హరితహారం కాదు.. 2లో..

# వన మహోత్సవం

- హరితహారం పేరు మార్పు..
- ఇక నుంచి ఈ పేరుతో, రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం



తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలగాణకు హరితహారం పేరును మార్చింది.

## విజయదుర్గ అమ్మవారి దేవాలయ వార్షికోత్సవము



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపాలిటీ మిథిలా నగర్ లోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయ ఏడవ వార్షికోత్సవ వేడుకలకు ఆదివారం ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మ వారి దివ్య ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నానని తెలిపారు..ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు రంగారాయ ప్రసాద్, బౌరంపేట్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు శ్రీకర్ గుప్త, ఆలయ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్ ఠాగూర్, ధనుంజయ రెడ్డి, ప్రవీణ్, కిరణ్, శ్రీనివాస్ వెలగపూడి, జనార్ధన్, విజయ్, రజిని, పద్మ, ఉమాదేవి, ఉమా, సుభాషిని, సంధ్య, మరియు స్థానికులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు..

## ఒకే దేశం ఒకే చట్టం ఒకే ప్రజా ఏక్తా భారత్




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్ గార్ల ఆధ్వర్యంలో “”ఒకే దేశం– ఒకే చట్టం –ఒకే ప్రజా– ఏక్తా భారత్”” నినాదంతో కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు కోరుతూ దేశ ప్రజలందరినీ ఒకే తాటిపైకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తూ అసువులు బాసిన జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఆదివారం రోజున చౌటుప్పల్ లోని తంగేడుపల్లి చౌరస్తా దగ్గర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్ జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం ఆత్మబలిదానం అయినటువంటి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధన కోసం పని చేయటం సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీధర్ బాబు, గుజ్జుల సురేందర్ రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఉడుగు వెంకటేశం గౌడ్, ఆలే చిరంజీవి, ముత్యాల భూపాల్ రెడ్డి, కైరంకొండ అశోక్, వనం ధనంజయ, కడారి ఐలయ్య, లగోని పాండుగౌడ్, పబ్బు కుమార్, పాలెం అశోక్ గౌడ్, బత్తుల జనార్ధన్, కంచర్ల వెంకట్ రెడ్డి, ఎర్ర గణేష, పర్ని శేఖర్ రెడ్డి, కొండూరు దుర్గయ్య, కొండాపురం దుర్గయ్య, బాతరాజు ప్రవీణ్, గట్టు మొగిలయ్య, బత్తుల రాజశేఖర్, బాతరాజు లింగస్వామి, గోశిక నరహరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా నివాళులు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద నివాళులు అర్పించి తన బలిదానానికి గుర్తుగా కార్యకర్తలు మొక్కలు నాటడం జరిగింది అలాగే రామాజీపేట గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి సురతాని భాగ్యలక్ష్మి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కురుమ మల్లారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి బోడుగం శ్రీకాంత్ రెడ్డి ఉపాధ్యక్షులు కునారపు భూమేష్ కడార్ల శ్రీనివాస్ గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు తిరుపతి నాయక్ దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి రాజేష్ ఉపాధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు దాసరి రవి రామాజీపేట గ్రామ శాఖ బిజెపి అధ్యక్షులు బోయిని నరేందర్ ఎంపీటీసీ ఆకుల మహేష్ మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు కోలశంకర్ గంగస్వామి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి




ప్రజాగొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బలి దాన్ దివాస్ కార్యక్రమాన్ని జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్ పల్లపు రవి ఠాగూర్ రాజేష్ కైలాసకోటి గణేష్ మోతే స్వామి ఇంటికల స్వరూప తుడి రవిచంద్ర రెడ్డి మోడెం రాజు రావుల శ్రీనివాస్ రాకేష్ ఠాగూర్ కొండ్లె నాగేష్ మేక సుధాకర్ రెడ్డి పత్తి జనార్దన్ రెడ్డి శీలం జయప్రకాష్ గర్రెపల్లి నిరూప రాణి రాచపల్లి ప్రశాంత్ అప్పల రవీందర్ ముకుంద సుధాకర్ ఉడుగుల మహేందర్ వేముల జగన్ దార కృష్ణ రాపర్తి ప్రవీణ్ బద్రి వీణవంక శివ గుర్రం పరశురాములు ఆవంచ వెంకటేష్ కనమల లక్ష్మి కేశ స్వరూప రాపర్తి అఖిల్ దామెర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ**

**10 ఏళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం 2018 ఎన్నికల్లో రుణమాఫీ చేస్తామని ప్రకటించి రైతులను మోసం చేసింది**

**కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రకటించడంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతన్నల హర్షం**

**మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు నాగని ఆంజనేయులు**



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు నాగని ఆంజనేయులు ప్రజా గొంతుక పత్రికతో మాట్లాడుతూ ఈ విదంగా అన్నారు.రైతుల సంక్షేమమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రకటించడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ ముఖ్య అతిధులుగా విచ్చేసిన బహిరంగ సభ వరంగల్ డిక్లరేషన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి, ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం రుణమాఫీకి శ్రీకారం చుట్టారని కొనియాడారు.జులై 15 నుండి ఆగస్టు 15 లోపు ఈ రాష్ట్రంలో రైతులు బ్యాంకులలో తీసుకున్న వ్యవసాయ రుణాలు 31 వేల కోట్లు రుణమాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం 2018 ఎన్నికల్లో రుణమాఫీ చేస్తామని ప్రకటించి రైతులను మోసం చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి రైతులకు మాట ఇచ్చి ఈ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రుణమాఫీ చేయడం పట్ల రైతుల తరపున ముఖ్యమంత్రికి కుల్కచర్ల మండల శాఖ దళితుల తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా వానకాలం సన్న వడ్ల పంటలకు క్వింటాలకు రూ “500 ల బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పార్లమెంటు ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రచారంలో భాగంగా ఆగస్టు 15 లోపు రైతుల రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించి రుణమాఫీకి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 60 వేల కోట్లు అప్పు ఉండగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఆరున్నర లక్షల కోట్లు అప్పులు చేసిందని విమర్శించారు.అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఆరు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్, 10 లక్షల ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు అమలు చేసిందన్నారు.ఈ జూలైలో ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.బిజెపి,బీఆర్ఎస్ ప్రభుత్వాలు రెండు ఒకటేనని, రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు హెద్దేవా చేశారు.రాబోయే రోజుల్లో ప్రతి గ్రామాన్ని ఒక యూనిటీగా తీసుకొని రైతులకు పంటల భీమా పథకం ఈ ప్రభుత్వం అమలు చేయబోతుందని అన్నారు.రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతుల రుణమాఫీ పట్ల సీఎం రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్య మంత్రి బట్టీవిక్రమార్కకు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు,పరిగి ముద్దుబిడ్డ, రైతు పక్షపాతి ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిన తర్వాత ఏ లక్ష్యం కోసం తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామో, ఏ హక్కుల సాధన కోసం తెలంగాణ రాష్ట్రానికి ఉద్యమం నడిపించామో ఆ హక్కుల సాధనలో పది సంవత్సరాల ఫాసిష్ఠ ప్రభుత్వం తర్వాత మొట్టమొదటిసారి ప్రజల కోసం ప్రజా పాలన కొనసాగిస్తున్నటువంటి రైతు పక్షపాతి, రైతు సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మొన్న తెలంగాణ లో ఉన్నటువంటి రైతన్న సమస్యలను వారి ఆర్థిక స్థితిగతులను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి ఏదైతే ఎన్నికల సమయంలో ఏకకాలంలో 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని మాటిచ్చారో ఆ మాట నిలబెట్టడం కోసం నిన్న జరిగినటువంటి క్యాబినెట్ తీర్మానం లో ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి అన్న మాట తప్పకుండా రేవంత్ రెడ్డి 2018 సంవత్సరం నుంచి 2023 వరకు ఎవరైతే రుణాలు తీసుకొని ఆర్థిక ఊబిలో కూర్కుపోయినటువంటి రైతన్నలను ఆదుకోవాలనే సంకల్పంతో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రకటించడం రాజకీయ నిర్ణయాలలో ఒక మైలురాయి అని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.భవిష్యత్తులో కూడా ఎన్నికల మ్యానిఫెస్ట లో పొందుపరిచినటువంటి అన్ని హామీలను కూడా ఇదే స్థాయిలో ప్రజలకు అందే విధంగా నిరంతరం కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా అయితే ఇప్పుడు ఆశీర్వదించి ముందుకు నడిపించారో రానున్న కాలంలో కూడా ఇదే విధంగా ఆదరించాలని అయన కోరారు.

## రుణమాఫీ, రైతు భరోసా తో రైతన్న కన్నీరు తుడుస్తున్న ముఖ్యమంత్రి

కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిన తర్వాత ఏ లక్ష్యం కోసం తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామో, ఏ హక్కుల సాధన కోసం తెలంగాణ రాష్ట్రానికి ఉద్యమం నడిపించామో ఆ హక్కుల సాధనలో పది సంవత్సరాల ఫాసిష్ఠ ప్రభుత్వం తర్వాత మొట్టమొదటిసారి ప్రజల కోసం ప్రజా పాలన కొనసాగిస్తున్నటువంటి రైతు పక్షపాతి, రైతు సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మొన్న తెలంగాణ లో ఉన్నటువంటి రైతన్న సమస్యలను వారి ఆర్థిక స్థితిగతులను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి ఏదైతే ఎన్నికల సమయంలో ఏకకాలంలో 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని మాటిచ్చారో ఆ మాట నిలబెట్టడం కోసం నిన్న జరిగినటువంటి క్యాబినెట్ తీర్మానం లో ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి అన్న మాట తప్పకుండా రేవంత్ రెడ్డి 2018 సంవత్సరం నుంచి 2023 వరకు ఎవరైతే రుణాలు తీసుకొని ఆర్థిక ఊబిలో కూర్కుపోయినటువంటి రైతన్నలను ఆదుకోవాలనే సంకల్పంతో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రకటించడం రాజకీయ నిర్ణయాలలో ఒక మైలురాయి అని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.భవిష్యత్తులో కూడా ఎన్నికల మ్యానిఫెస్ట లో పొందుపరిచినటువంటి అన్ని హామీలను కూడా ఇదే స్థాయిలో ప్రజలకు అందే విధంగా నిరంతరం కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా అయితే ఇప్పుడు ఆశీర్వదించి ముందుకు నడిపించారో రానున్న కాలంలో కూడా ఇదే విధంగా ఆదరించాలని అయన కోరారు.

# రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

–టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



వరంగల్ రైతు డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఒకే దఫాలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించడంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు రేవల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖా అధ్వర్యంలో రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించి మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్ మట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకి ఇచ్చినా మాట ప్రకారం 12/12/2018 నుంచి 9/12/2023 మధ్య ఐదేళ్ల కాలంలో రైతులు తీసుకున్న రుణాలను రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఈ రుణమాపి డిసెంబర్ 12, 2018 నుంచి డిసెంబర్ 9, 2023 లోపు తీసుకున్న రుణాలకు వర్తింపు ఉంటుందని రుణమాఫీ ద్వార 48 లక్షల మంది రైతులకు ఉపయోగ పడుతుందని దాదాపు 31 వేల కోట్ల రుణమాఫీకి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆగస్టు 15, 2024లోపు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తుందని. సర్కారు రుణమాఫి నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఓబీసీ అధ్యక్షుడు బట్టు శ్రీను యాదవ్,మాజీ సర్పంచ్ కోన్రెడ్డి వెంకటయ్య, గ్రామ శాఖా అధ్యక్షుడు బట్టు శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు తుమ్మలపల్లి చంద్ర రెడ్డి, లింగా రెడ్డి,మేకల రాములు , కొండల్ ,వంగూరి చంద్రయ,గొసుల శ్రీను, సాయిలు, రైతులు రాములు, మద్ది రమేష్,బట్టు గిరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం.తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గంపర్పాటు.

ప్రజా గొంతుక ప్రతినిధి//షేక్ షాకీర్//నల్లగొండ జిల్లా//

పూలే,అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ 33 జిల్లాల ప్రాతినిధ్యంతో తేదీ 22 జూన్ 2024 శనివారం రోజున హైదరాబాదులో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన హనుమకొండ జిల్లా అధ్యక్షులు లోకిని సమ్మయ్య ప్రధాన కార్యదర్శి మానుపాటిరమేష్

హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు పులిచేరి సారయ్యవరంగల్ జిల్లా అధ్యక్షులు కేతిరి రాజశేఖర్వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఓని సదానందంభూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు కేతిరి సుభాష్భూపాల్ పల్లి జిల్లా యూత్ అధ్యక్షులు అంగడి ప్రశాంత్భువనగిరి జిల్లా అధ్యక్షులు కూతాడి సురేష్భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాడి యాదగిరినల్గొండ జిల్లా అధ్యక్షులు రుద్రాక్ష వెంకన్న నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కూరాకుల విజయకుమార్. నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు. రుద్రాక్షి. ఏడుకొండలు.సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నల్గొండ వీరన్న

సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బండమీది ఎల్లయ్య.ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఉపేందర్.మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దుగ్యాల బాబుమంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి లోకిని రవి మహబూబ్ నగర్ జిల్లా నాయకులు మొగులయ్య లతో పాటుమండల అధ్యక్షులకు మండల ప్రధాన కార్యదర్శులకు యూత్ అధ్యక్షులకు యూత్ ప్రధాన కార్యదర్శిలకు

రాష్ట్ర కమిటీ తరపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

పాల్గొన్నవారు. హైదరాబాదు నగర అధ్యక్షులు రస్తాపురం సత్యనారాయణ. హైదరాబాదు నగరం ప్రధాన కార్యదర్శి.బిజిలి ఎల్లేష్.సీనియర్ నాయకులు కేమసార%శీ% మల్లేష్

మీరందరూ హాజరై ఏకగ్రీవంగా రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నందుకు మరొకసారి రాష్ట్ర కమిటీ తరపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాంరాష్ట్ర అధ్యక్షులుగాలోకిని రాజురాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కోనేటి నరసింహరాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కేసి



రవికుమార్రాష్ట్ర కోశాధికారిగా: వనం రమేష్రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రాక్ష నరసింహకోనేటి రాజురాయపురం వెంకటేశ్వర్లు.కెమసారం. మల్లేష్.కేతిరి రాజశేఖర్పల్లకొండ ప్రభాకర్రాష్ట్ర కార్యదర్శులు:పాతపల్లి నరసింహకోనేటి సమ్మయ్యతదుపరి రాష్ట్ర కమిటీ సమావేశంలో పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది. దయచేసి అర్థం చేసుకుంటారని ఆశిస్తూ.. మీ అందరి తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ హైదరాబాద్.

## 135 వారాలుగా నిరంతరంగా కొనసాగుతున్న అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 135 వ వారం కార్యక్రమంలో భాగంగా. శ్రీమతి పంపన అరుణ కుమారి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు శ్రీమతి%ఱ%శ్రీ పంపన రాము - రవణమ్మలి లు పంపిన వితరణతో చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 300 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది. పేదవారికి ఈ విధంగా అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, వారి ఆకలి తీర్చడమనే ఈ మహా సంకల్పానికి ప్రతీ ఒక్కరూ చేయూతనివ్వాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కోరారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలతో పాటూ, సంస్థ సభ్యులు తమ సేవలందించారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన ఆరోపణలకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి లీగల్ నోటీస్

ప్రజాగొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

రామగుండం ఎన్టీపీసీ నుంచి ఉత్పత్తి అయ్యే ఫ్లై యాష్ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పై నిరాధార ఆరోపణలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, టీ న్యూస్ ఛానెల్ , టీ న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్ జోగినపల్లి సంతోష్ కుమార్,నమస్తే తెలంగాణ దినపత్రిక, పార్టీ చీఫ్ ఎడిటర్ తిగుళ్ళ కృష్ణమూర్తి , తెలంగాణ పబ్లికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ లకి లీగల్ నోటీసులు జారీ చేసిన అడ్వకేట్ ఈటోరు పూర్ణచందర్ రావు ఫ్లై యాష్ అనేది ఎన్టీపీసీ నుండి ఉత్పత్తి అవుతుంది..అది వినియోగించుకోవడానికి వీలుండదు.దీనిని టెండర్ల ప్రక్రియ ద్వారా ఉచితంగా సప్లై చేస్తారు.ఈ ఫ్లే యాష్ ను రోడ్ల నిర్మాణానికి ,బ్రిక్స్ తయారీ కి ఉపయోగిస్తారు. ఈ ఫ్లై యాష్ రామగుండం నుండి వివిధ ప్రాంతాలకు వెళ్తుంది. ఈ లారీలలో ఎంత ఫ్లై యష్ పోతుంది అనేది అన్లోడ్ ఎన్టీపీసీ మాత్రమే చూసుకుంటుంది.ఫ్లై యాష్ ఎక్కడ లోడింగ్ అవుతుందో అక్కడ అడగల్సింది పోయి హుజురాబాద్ లో కౌశిక్ లారీలను ఆపి మంత్రి పై ఆరోపణలు చేశారు.కానీ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆ లారీల్లో ఓవర్ లోడ్ తో వెళ్తుందని ప్రతి లారికి డబ్బులు తీసుకుంటూ పంపిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ పరువుకు భంగం కలిగేలా నిరాధార ఆరోపణలు చేశారు.ఫ్లై యాష్ అనేది రోజుకు వేల మెట్రిక్ టన్నులు వెళ్తుంటాయి..అది అధికారులు చూసుకుంటారు.అది పంపిస్తున్న ఎన్టీపీసీ చూసుకుంటుంది. అది టెండర్ ద్వారా ఎవరైతే తీసుకుంటున్నారో వాళు ళ్ళ చూసుకుంటారు.కానీ వ్యక్తిగత కక్ష తో రాజకీయంగా ఎదుర్కోలేక మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన ఆరోపణలకు గానూ అడ్వకేట్ పూర్ణచందర్ రావు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి లీగల్





నోటిసులు జారీ చేశారు.అది ప్రసారం చేసిన టీ న్యూస్ ఛానెల్ తో పాటు నమస్తే తెలంగాణ దిన పత్రిక కు కూడా ఈ లీగల్ నోటిసులు పంపించారు..

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ హర్షం వ్యక్తం చేసిన కర్శకులు

జిల్లా కాంగ్రెస్ నాయకులు సాల్విడ్ విట్టల్ నాయక్

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సాల్విడ్ విట్టల్ నాయక్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.సార్వత్రిక ఎన్నికల సందర్భంగా వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పంట రుణాలకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుల పక్షపాతిగా రేవంత్ సర్కార్ నిలిచిందని అన్నారు.ఈ పథకానికి 31 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి సుమారు 48 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరేలా తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని అన్నారు.అదేవిధంగా రానున్న రోజుల్లో కూడా ఇచ్చిన హామీలన్నీ అమలయ్యేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని ఆకాంక్షిస్తూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకి,పరిగి ముద్దుబిడ్డ, ప్రజల ఆశజ్యోతి, ప్రజాబంధువు, ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డికి,మంత్రివర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## దేవాలయ వార్షికోత్సవంలో కోలన్ హన్మంత్ రెడ్డి



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125డివిజన్ ఆదివారం గాజులరామారం పరిధిలోని మిథాలీ నగర్ శ్రీశ్రీశ్రీ విజయ దుర్గాంభిక ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ:సంతోషాలతో ఉండాలని కోరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమం లో డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా అంబర్ పై తనిఖీలు



-60 వేల అంబర్ తంబాకు ప్యాకెట్ల స్వాధీనం

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వరంగల్ సి పి , డిసిపి ,నర్సంపేట ఏసిపి మరియు నెక్కొండ సీఐ ఆదేశాల మేరకు నిషేధిత గుట్కా మరియు అంబర్ ప్యాకెట్లు వాటిపైన నెక్కొండ మండలంలోని అన్ని కిరాణం షాపులు మరియు పాన్ షాప్ లలో తనిఖీలు నిర్వహించారు . అందులో భాగంగా నెక్కొండలోని కర్నాటి వెంకటేశ్వర్లు ,%ం/శీ% పట్టాభి రమణ, 62 ,అనే అతని ఇంటిలో నిలువచేసిన సుమారు 61212 విలువ గల నిషేధిత తంబాకు గుట్కా అంబర్. ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు నిషేధిత గుట్కా అంబర్ తంబాకు అమ్ముతున్న కర్నాటి వెంకటేశ్వర్లు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో.ఎల్ఓసి చెక్కు అందజేత.



జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ఆధ్వర్యంలో.

వలిగొండ జూన్ 23 ప్రజా గొంతుక ప్రతినిధి

. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామనికీ చెందిన %వీణ% . షబ్బీర్ కు %జవీ=ఖీ% నుండి %ూాజ% ,2,50,000.00 రెండు లక్షల యాభై వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేసినారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి , సుక్క ముత్యాలు ఉప సర్పంచ్ (మాజీ), గ్రామ శాఖ జనరల్ సెక్రటరీ కోడితల కరుణాకర్,సేవధల్ యాదాద్రి భువనగిరి జిల్లా జనరల్ సెక్రటరీ కోప్పుల బాలరాజు,పాల సంఘం అధ్యక్షుడు జెక్కిడినరసింహ రెడ్డి,కసరబోయిన లింగయ్య మాజి గుట్ట డైరెక్టర్, జకిడి రాంరెడ్డి,సామ రాం రెడ్డి,బసాని అన్సాయిలు,జినుకల యాదయ్య,గోడెటి ఐలయ్య మరియు కసిరబోయిన వేంకటేశ్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాగొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

హుజురాబాద్ మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలో అటెండెన్స్ పాయింట్ వద్ద ఆదివారం మున్సిపల్ కార్మికుల సమస్యల గురించి తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు రూ.26,000 వేల వేతనం, పలు సమస్యలు గురించి మాట్లాడారు. ఈనెల 26 న కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో యూనియన్ టౌన్ అద్యక్షులు ఎండీ అంజు, ఉపాధ్యక్షులు రాసపల్లి సరోజన, సమ్మక్క, క్రాంతి కుమార్, మొగిలి, కోశాధికారి రోంటాల రాజేశ్వరి, ప్రచార కార్యదర్శి బొరగల కుమార్, రాజు, సహాయ కార్యదర్శి రాజేష్, సోషల్ మీడియా ఇన్చార్జి చిరంజీవితో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ పావని హాస్పిటల్ ఆద్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం



ఉచిత మెగా వైద్య శిభిరానికి విశేష స్పందన

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలం బోర్నపెల్లి గ్రామంలో ఆదివారం జగిత్యాల పట్టణంలోని జంబిగద్దే చౌరస్తాలో గల శ్రీ పావని మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డా.శ్రీకాంత్ రెడ్డి, డా.పావని రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. హాస్పిటల్ వైద్యులు దాదాపు 200 మంది రోగులకు ఉచిత బిపి, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. గ్రామ తాజ మాజీ సర్పంచ్ పాదం రాజు మాట్లాడుతూ, వాన కాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏమైనా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కోల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ అంజనేయులు, నరేంధర్, రాజేంధర్, రవింధర్, మల్లారెడ్డి, ప్రభాకర్, జలేంధర్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిభిరంకు చక్కని స్పందన

ప్రజాగొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



నెహ్రూ యువ కేంద్రం కరీంనగర్ ఆధ్వర్యంలో యువశక్తి యూత్ అసోసియేషన్ రాజపల్లి వారు ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్య శిభిరంకు ప్రజల నుండి చక్కన స్పందన వచ్చిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. భగీరథ్ మరియు వారి టీమ్ వచ్చి ఉచితంగా ఓపి, బిపి, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయంతం చేసినందుకు యువ శక్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మునిగాల అశోక్ గ్రామ ప్రజలకు మరియు డా. భగీరథ్ కి మరియు వారి టీమ్ మెంబర్స్ భరత్ రెడ్డి, వెంకటేష్, చరణ్ తేజ, కావ్య, మధు, వందన, వైష్ణవికి కృతజ్ఞతలు తెలిపారు. యువ శక్తి యూత్ అసోసియేషన్ వారు డా. భగీరథ్ ను అనంతరం శాలువాతో సన్మానించి ప్రత్యేక కృత్జతలు తెలిపారు. ఉచిత గుండె వైద్య శిబిరం కు ప్రజల నుండి విశేష స్పందన వచ్చిందని నిర్వాహకులు తెలిపారు.

## అండర్ పాస్ లో నీరు నిల్వ లేకుండా చూడండి



- వీవర్స్ కాలనీ ప్రజల కష్టాలు పరిష్కరించాలి
- రైల్వే,మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి
- సమస్య పరిష్కారం కోరుతూ అధికారులకు జనగామ అమ్మ ఫౌండేషన్ టీం సభ్యుల వినతి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ పట్టణంలోని వీవర్స్ కాలనీ కి వెళ్లే అండర్ పాస్ వద్ద వర్షాకాలం ప్రారంభం కాక ముందే మురికి నీరు చేరి ప్రయాణికులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని వెంటనే మరమ్మత్తులు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులు కోరారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఇంతకు ముందుకు కేటాయించిన బడ్జెట్ ను వెంటనే రిలీజ్ చేసి జనగామ రైల్వే,మున్సిపల్ అధికారులు ఇక్కడ ప్రజలకు ఇబ్బందులు తొలిగేలా చూడాలని జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మని కుమార్ కోరారు. టీం సభ్యులు కొయ్యడ రవి,పండుగ నరేష్,సల్ల మహేష్,బింగి నరసింహులతో కలిసి అండర్ పాస్ ను పర్యవేక్షించి ప్రభుత్వానికి విన్నవించారు. అలాగే జనగామ నుండి హనుమకొండ రోడ్ లో జలజ వాటర్ ప్లాంట్ వద్ద జనగామ నుండి హైదరాబాద్ కు వెళ్లే ముఖ్యమైన రహదారి పై రోడ్డు కుంగి పోవడంతో ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని వెంటనే ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం ను వీడి మరమ్మతులు చేపట్టాలని వేడుకున్నారు.

## ప్రభుత్వ వసతి గృహంను సందర్శించిన సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనసేన పార్టీ సీనియర్ నాయకులు.. చందు నాయక్



ప్రజా గొంతుక జూన్ 24 డివిజన్ ప్రతినిధి
సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ నియోజకవర్గంలో ప్రభుత్వ బాలుర హాస్టల్స్ ను సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు నాయక్ సందర్శించి నూతన విద్యార్థులకు హాస్టల్స్ లో ఎలాంటి సమస్య ఉన్న నాకు తెలియజేయగలరని అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి హాస్టల్లో మెనూ ప్రకారంగా విద్యార్థులకు భోజనం అందజేయాలని అన్నారు హాస్టల్లో విద్యార్థులపై నిర్లక్ష్యం వహిస్తే మాత్రం సహించేది లేదు అని వాపోయారు పై అధికారులు మరియు జిల్లా అధికారులు వారానికి ఒక్కసారైనా హాస్టల్స్ ను సందర్శించాల్సిందిగా సంఘ నాయకుల తరఫునుంచి డిమాండ్ చేశారు స్కూల్ నుంచి రాగానే విద్యార్థులు బస్టాండ్ లో సినిమా థియేటర్లో ఎక్కువగా ఉంటున్నారు కనుక విద్యార్థులకు క్రమశిక్షణలో ఉంచుతూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు ఉండాలని అధికారులకు కోరారు చదువుతోపాటు స్పోర్ట్స్ పై కూడా అవగాహన కల్పించాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో సేవలాల్ బంజారా సంఘం నాయకులు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ సంఘాలతో కాలనీల అభివృద్ధి మరింత సాధ్యం



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ పరిధిలోని టి.ఎస్.ఐ.ఐ.సి కాలనీలోని షాపూర్ ఎలైట్ కౌంటీ అపార్ట్మెంట్స్ సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద ను తన నివాసం వద్ద కార్యాలయంలో కలిసిన సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలియచేసి శాలువాతో సన్మానించారు.

ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ సంఘం సభ్యులందరు ఐకమత్యంగా ఉంటూ ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. అనంతరం సంక్షేమ సంఘం సభ్యులు తమకు సీసీ రోడ్లు, వీధి లైట్లు ఏర్పాటు చేయవలసిందిగా ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి తక్షణమే సిసి రోడ్డుకు కావలిసిన వ్యయప్రణాళికలు రూపొందించి వాటి పరిష్కారానికి కావలసిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ మొహమ్మద్ సిద్ధిక్, వైస్ ప్రెసిడెంట్ ఎం. శ్రీనివాస్ రావు, జనరల్ సెక్రటరీ పిల్లి శంకర్, జాయింట్ సెక్రటరీ గిరీష్ కుమార్, ట్రెజరర్ కొబ్బరి గోవిందయ్య, సభ్యులు వెంకటేష్, నాగ రాజు, వీరనాల నందనార్, నుజ్జెల నాగరాజు, ఆలపాటి నరేష్ కుమార్, అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బిశ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ఘనంగా నిర్వహించరు,



పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్ బీజేపీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ (బలిదాన్ దివాస్ ) వర్ధంతి సందర్బంగా పూల మాల వేసి అయన మాట్లాడుతూ

1901, జూలై 6 న జన్మించిన శ్యాంప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడు. 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడు. హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ, జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందినాడు. కలకత్తా విశ్వవిద్యాలయం కులపతిగా పనిచేసిన అశుతోష్ ముఖర్జీ కుమారుడైన శ్యాంప్రసాద్ ముఖర్జీ కోల్‌కత లోనే ఉన్నత విద్యాభ్యాసం చేసినారు. 1951 న జనసంఘ్ పార్టీని స్థాపించి, ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా జూన్ 23, 1953 న మరణించేవరకు కొనసాగినాడు. జూన్ 23ని ముఖర్జీ వర్ధంతిగా మాత్రమే కాకుండా, రాజ్యాంగం నుండి ఆర్టికల్ 370 రద్దుకు తీర్మానం చేసిన రోజుగా కూడా జరుపుకుంటారు. ప్రతి మేనిఫెస్టోలోనూ, తాత్కాలిక ఆర్టికల్ 370ని రద్దు చేయమని ముఖర్జీ చేసిన ప్రకటన ధృవీకరించబడింది. మురళీ మనోహర్ జోషితో కలిసి ప్రయాణించి, శ్రీనగర్‌లోని లాల్ చౌక్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, ఆర్టికల్ 370 ఆగస్టు 5, 2019న రద్దు చేయబడింది. బిల్లును ఆమోదించడంలో హోంమంత్రి అమిత్ షా నిజమైన దేశభక్తుడిగా పనిచేశారు. పార్లమెంటు ఉభయ సభల్లో.

విద్య, రాజకీయాలు, సమాజం మరియు సాంస్కృతిక రంగాలలో ముఖర్జీ గణనీయమైన కృషి చేశారు. అతను 1929లో బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు అయ్యాడు మరియు 1934 నుండి 1938 వరకు కలకత్తా విశ్వవిద్యాలయానికి అతి చిన్న వయస్కుడైన వైస్-ఛాన్సలర్‌గా పనిచేశాడు. తరువాత, అతను బెంగాల్ ప్రావిన్స్‌కు ఆర్థిక మంత్రి అయ్యాడు మరియు తరువాత జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. ఆల్ ఇండియా హిందూ మహాసభ, మహాబోధి సొసైటీ మరియు రాయల్ ఏషియాటిక్ సొసైటీ. ముఖర్జీ రాజ్యాంగ పరిషత్ సభ్యుడు కూడా. స్వతంత్ర భారత తొలి మంత్రివర్గంలో మంత్రిగా దేశానికి సేవ చేసే అవకాశం వచ్చింది. మొదటి సాధారణ ఎన్నికల్లో దక్షిణ కలకత్తా నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య. ప్రధానకార్యదర్శులు గుండెల్లి సదానందం. గోదల సంపత్. శ్రీరామోజు శ్రీనివాస్. దొంగల వేణు. శనిగరపు ఐలయ్య. అయిత సాయి. బైరి సదానందం. బొజ్జపురి పృథ్వీరాజ్. తాళ్లపెల్లి సతీష్. కాలేరు వికాస్. దాట్ల మధుకర్. నిశాంత్. రమేష్. తదితరులు పాల్గొన్నారు

# కేయం ప్రతాప్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేయం ప్రతాప్ గౌడ్ జన్మదిన వేడుకలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్ళు,పార్టీ కార్యకర్తలు, కార్మికులు,దళిత సంఘం నాయకులు, అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లా బక్ష, మహమ్మద్ ఖాజా మియా, షేక్ బాబు మియా, బిజిలి కృష్ణ, మొహమ్మద్ జలీల్, వెంకట రమణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, షేక్ గౌస్, బుచ్చిరెడ్డి,లింగం, మౌలానా, దళిత సంఘం నాయకులు భూమయ్య, బీస్పల్లి రాజు, వహీద్. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు నీరుడు లావణ్య, దుర్గారాజ్ ముదిరాజ్, ప్రభావతి, లక్ష్మి నరసింహ కురుమ, పద్మ,లక్ష్మి,కార్మిక నాయకులు శాంతారావ్ ,శ్రీనివాసరెడ్డి, మల్లికార్జున్,భాషా, తాతాజీ, ప్రసాద్,రాజశేఖర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మ్యకల రమేష్



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మట్టి బాలరాజు సమక్షంలో మ్యకల రమేష్ టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలు, సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన రైతు రుణమాఫీ ఇంకా రానున్న మరెన్నో పథకాలు రాబోతున్నాయని, తెలంగాణ అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లుగా తెలియజేశారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా తమ్మడపల్లి గ్రామ ఉప అధ్యక్షుడు దొమ్మాట శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు దొమ్మాట చందు, రంగు అశోక్, గోలకొండ నాగరాజు, మూల రాజిరెడ్డి, సిద్దయ్య, ఆకుల శ్రీనివాస్, మండల నాయకులు మాసపేట రవీందర్ రెడ్డి, నల్ల నాగుల వెంకట్ చారి, ఎండి మసూద్ ,ఎద్దు హరీష్, అల్వాల ఎల్లయ్య, నీల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ,కొమ్మూరి చిత్రపటాలకు పాలాభిషేకం





మండల కేంద్రంలో
పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవం
పాల్గొన్న కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ,మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి , జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి చిత్రపటాలకు మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి పాల్గొని పాలాభిషేకం చేశారు. అనంతరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ రైతు రుణమాఫీ చేయలేక పోయిందని, ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి రైతుకు రుణ విముక్తి కలిగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఎలక్షన్ లో చెప్పిన విధంగా, 6 గ్యారంటీ పథకాలలో భాగంగా ఐదు పథకాలు అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వమని నిరూపించుకుందని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జంగిటి విద్యనాథ్ మాసాపేట రవీందర్ రెడ్డి, ఎండి మసూద్, నల్ల నాగుల వెంకట చారి, మట్టి బాలరాజు, అల్వాల ఎల్లయ్య, దిడిగా రమేష్, ఎద్దు హరీష్, నీల రమేష్, చింతల కర్ణాకర్ ,పర్వతం యాదగిరి, పలు గ్రామ శాఖ అధ్యక్షులు మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య రెడ్డి, మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, సుమారు 500 మంది కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తగిలి గేద మృతి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఓరుగంటి కిషన్ కు చెందిన పాడిగేద వ్యవసాయ భూమిలో మేతమేస్తూ విద్యుత్ స్తంభాన్ని తాకగా విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది దీంతో సుమారు యాభైవేల రూపాయల విలువ గల పాడి గేదకు విద్యుత్ శాఖ వారు తగిన నష్టపరహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు..

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం



ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ హర్షం వ్యక్తం చేసిన రైతులు
కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి

వలిగొండ జూన్ 23 ప్రజా గొంతుక ప్రతినిధి:

వలిగొండ. మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు. వాకిటి అనంతరెడ్డి. పత్రిక ప్రకటన చేస్తూ అనంతరెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పంట రుణాలకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుల పక్షపాతిగా రేవంత్ సర్కార్ నిలిచిందని అన్నారు. ఈ పథకానికి 31 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి సుమారు 48 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరేలా తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని అన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో కూడా ఇచ్చిన హామీలన్నీ అమలయ్యేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని ఆకాంక్షిస్తూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. మరో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి. భువనగిరి పార్లమెంట్ సభ్యులు. చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి. ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పొన్నంకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సవాల్

## -హుజురాబాద్ ప్రజలకు కష్టం వస్తే ఎంత దూరమైనా వెళ్తా...

- అధికారులు తస్మాత్ జాగ్రత్త%ో% పద్ధతి ప్రకారం నడుచుకోండి
- ఇల్లీగల్ పనులకు లీగల్ నోటీసులు సరిపోవు
-తెలంగాణలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం తథ్యం

– హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**ప్రజాగొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్**



రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన ఫ్లై యాష్ స్కాంలో మంత్రి పొన్నం ప్రభాకర్ డబ్బులు తీసుకోలేదని వెంకటేశ్వరస్వామి మీద ఒట్టేసి చెబితే బహిరంగ క్షమాపణకు సిద్ధంగా ఉన్నానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ కు సవాల్ విసిరారు. హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం 11 గంటలకు అపోలో వెంకటేశ్వరస్వామి దేవాలయానికి వస్తానని, మంత్రి పొన్నం కూడా అక్కడికి రావాలని ఫ్లై యాష్ స్కాంలో డబ్బులు తీసుకోకుంటే వచ్చి దేవుడు సాక్షిగా ప్రమాణం చేయాలని అన్నారు. ఒకవేళ బుధవారం వెంకటేశ్వరస్వామి దేవాలయానికి రాకుంటే అదే సమయంలో మీడియా సాక్షిగా మరికొన్ని నిజాలు బయటపెడతానని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలిచిన అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలను చెక్కులు పంపిణీ చేయకుండా అడ్డుకోవడం సరైంది కాదన్నారు. జీవో నెంబర్ (18 )2016 ప్రకారం చెక్కుల పంపిణీకి ఎమ్మెల్యే కే పూర్తి అధికారం ఉందని ఆయన అన్నారు. చెక్కుల పంపిణీ చేయాలని ఎమ్మార్వోలకు ఇప్పటికే సమయం కేటాయించాలని విజ్ఞప్తి చేసినప్పటికీ మంత్రి పొన్నం ప్రభాకర్ సమయం ఇవ్వాలంటూ దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. హుజురాబాద్ కు వచ్చిన 381 చెక్కులను ఎందుకు పంచనివ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తితే చూస్తూ ఊరుకోనని హుజురాబాద్ ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్తానని ఆయన హెచ్చరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కి నాపైన ఏదైనా కోపం ఉంటే నా మీద తీర్చుకోవాలి తప్పా ప్రజల మీద కాదన్నారు. ఈనెల 27 తారీకు వరకు చెక్కుల సమయం ముగుస్తున్నప్పటికీ ఎందుకు పంచడం లేదో చెప్పాలన్నారు. కలెక్టర్ నుంచి మొదలుకొని కిందిస్థాయి అధికారుల వరకు పద్ధతి ప్రకారం నడుచుకోవాలని లేనియెడల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. నిబంధనలు అతిక్రమించిన అధికారులకు సంబంధించి బ్లాక్ బుక్కు ప్రిపేర్ చేశామని ప్రస్తుతం తప్పించుకున్నప్పటికీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పుడు అధికారులు ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. గతంలో కూడా చెక్కుల పంపిణీ విషయంలో మంత్రి మాటలు విన్న అధికారుల పరిస్థితి ఏమైందో గమనించుకోవాలన్నారు. చెక్కుల పంపిణీలో అవినీతికి పాల్పడిన అధికారులు జైలుకుపోయిన సంఘటన గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలుగా ఉన్న నియోజకవర్గాల్లో వాళ్లే చెక్కుల పంపిణీ చేసుకున్నప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా గెలిచిన మేము చెక్కులు ఎందుకు ఇవ్వకూడదని ఆయన ప్రశ్నించారు. మమ్మల్ని కూడా ప్రజలే ఓట్లు వేసి గెలిపించుకున్నారు కదా అని అన్నారు. చెక్కులు పంపిణీ విషయంలో మాకు ప్రాధాన్యత ఇవ్వకుంటే సంబంధిత అధికారులను పార్టీ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేస్తామని ఆయన అన్నారు. చెక్కుల పంపిణీ విషయంలో మంత్రి అధికారులను బెదిరిస్తున్న ఆడియోను కూడా మీడియా ముందు ఉంచామన్నారు. ఫ్లై యాష్ స్కామ్ లో కౌశిక్ రెడ్డికి, సంతోష్ రావు, టీ న్యూస్, నమస్తే తెలంగాణకు నోటీసు పంపించామని చెబితే సరిపోదని, అక్రమ దందాలకు లీగల్ నోటీసులు పంపించామని సర్ది చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. మీరు పంపించిన లీగల్ నోటీసులకు మా లీగల్ సెల్ నుంచే సమాధానం వస్తుందన్నారు. ట్రాన్స్పోర్ట్ మంత్రిగా ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఒకటే సవాల్ విసురుతున్నాను అని, ఓవర్ లోడ్ లారీలో పోవచ్చా సమాధానం చెప్పాలన్నారు. 16 టైర్ల లారీలో 32 టన్నుల యాష్ పోవాల్సి ఉంటే 80 టన్నులు ఎలా పోతుందో సమాధానం చెప్పాలన్నారు. ఎమ్మెల్యేగా ఉండి లైవ్ లో లారీలను పట్టుకొని స్కాం బయటపెట్టినప్పటికీ ఇప్పటికీ లారీలు అలానే యాష్ తరలించడం వెనక ఆంతర్యం ఏమిటి అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ నెల నుంచి అవ్వ, తాతలకు ఇంట్లో రెండు పెన్షన్లు ఇస్తామని చెప్పారని, డిసెంబర్ నుంచి ఇప్పటివరకు రెండో పెన్షన్ తో పాటు నాలుగు వేలకు పెంచుతామన్న పెన్షన్ మొత్తం కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు ఆరు గ్యారెంటీలో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుబంధు, కొనుగోలు పై బోనస్ కూడా వెంటనే ఇవ్వాలన్నారు. ముఖ్యంగా పెళ్లి చేసుకున్న ఆడబిడ్డలకు లక్ష 116 తో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలన్నారు. కొంతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ విడిచి వేరే పార్టీలోకి వెళ్తున్నారని, బీఆర్ఎస్ పార్టీకి మనుగడ లేదని ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఒకరిద్దరు ఎమ్మెల్యేలు పోయిన పార్టీకి వచ్చిన నష్టమేమీ లేదని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి తప్పకుండా వస్తుందని అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని వీడిపోయిన ఏ ఒక్క నాయకుని కూడా తిరిగి పార్టీలోకి తీసుకునే ప్రసక్తే లేదని అన్నారు. రాష్ట్రంలో అన్ని పార్టీల కంటే బీఆర్ఎస్ క్యాడరే పటిష్టంగా ఉందని, తిరిగి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరం కార్యకర్తల కష్టపడతామని అన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో అభివృద్ధి జరిగే లేదని చెప్పే దమ్ము ఎవరికైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు. దేశంలో కాంగ్రెస్, బిజెపి పాలిత ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్రం కంటే ఏదైనా రాష్ట్రం అభివృద్ధిలో ఉందా చెప్పాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి మంత్రివర్గ చిత్రపటానికిపాలాభిషేకం

–కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలసంక్షేమం నీలం మధు

**ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జోన్ 23**

పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డె కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో

మాటిస్తే కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుతుందని, ఒకే విడతలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయమని ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు ఒకే విడతలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తూ రాష్ట్ర క్యాబినెట్ ,ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సంబరాలు నిర్వహించి ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజ నరసింహ చిత్రపటాలకు రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని ప్రభుత్వం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని అనాదిగా రైతుల శ్రేయస్సు కోసం సంక్షేమం కోసం పాటుపడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. తెలంగాణలో ముఖ్యమైన జల ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ హాయంలోనే నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రతి పంటకు నీరందించాలని, ప్రతి చేనును తడపాలని రైతులను ఆర్థికంగా స్థితిమంతులను చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తూ నూతన ప్రాజెక్టులకు సైతం శ్రీకారం చుడుతున్నారని తెలిపారు వ్యవసాయానికి పునర్వైభవం తీసుకువచ్చి రైతుల కళ్ళలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తపన అన్నారు. అందులో భాగంగా 2 లక్షల రూపాయల రుణమాఫీని ఒకే దఫాలో చేయడంతో రైతులంతా ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ తో పాటు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంతో మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థను కల్పించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు. రైతులకు అండగా నిలబడుతూ ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు దామోదర రాజనర్సింహ కొండా సురేఖ, రాష్ట్ర క్యాబినెట్ కు ఆయన ప్రత్యేక









ధన్యవాదాలు తెలిపారు. ఒక రైతు బిడ్డగా తాను సైతం రైతన్నల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, పిసిసి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి,ఎంపీ మాణిక్యరావు, ప్రతాప్ రెడ్డి,నారాబోయిన శ్రీనివాస్,సుంకరబోయిన మహేష్,మల్లేష్, సత్యా నారాయణ, వెంకటేష్, శ్రీశైలం, అశోక్, శేఖర్, రైతులు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# మహిళా సంఘంకు నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన తాటి నాగమణి

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఐద్వా మహాసభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ మహాసభ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐద్వ కార్యదర్శి, మండలపు జ్యోతి అధ్యక్షతన నూతన అధ్యక్షులుగా తాటి నాగమణి నూతన సెక్రటరీగా పసుపు గంటి సమ్మక్క నీ నియమించారు.ఈ యొక్క కార్యక్రమంలో నూతన సెక్రటరీ మాట్లాడుతూ వర్షాకాలం మొదలు అయినది అనేక రోగములు వచ్చే ప్రమాదం ఉన్నది ఉన్న పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేశారు చర్ల హాస్పటల్లో డాక్టర్లు ఉన్నా కానీ కనీసం ఒళ్ళు నొప్పులకు జ్వరానికి కూడా మందులు లేక మెరుగైన పరికరాలు లేక వైద్యం సరిగా అందించలేకపోతున్నారు హాస్పిటల్ కి వెళితే మెరుగైన మందులు లేక ప్రైవేట్ హాస్పిటల్ కి రాస్తున్నారు కొయ్యూరు వెళ్ళగా అక్కడ కూడా అదే పరిస్థితి రోజు కూలికి వెళితే కానీ పూట గడవని పరిస్థితిలో ప్రజలు మందులు కొనలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు అందుబాటులో డెంటల్ డాక్టర్ ఉన్నా కానీ సరైన పరికరాలు లేక వైద్యానికి సరిపడా మందులు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు ఇప్పటికైనా మండల జిల్లా మరియు ఉన్నత అధికారులు స్పందించి మెరుగైన వైద్యం కొరకు మందులు సాఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ యొక్క కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైనటువంటి మహిళా సంఘం



నెంబర్లు సాయం రమాదేవి. పూస భద్రకేలి.అల్లం రాజేశ్వరి. సోడి నాగమణి. ఇసంపల్లి గోపమ్మ. చింతకాయల లావణ్య.పలక సూరమ్మ.సూరమ్మ పాల్గొన్నారు.

## దేవాలయాన్నిసందర్శించిన అదనపు కలెక్టర్...



**ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.**

జోగులాంబగద్వాలజిల్లా
ద్వాలతాలూకాఆదిశిలక్షేత్రంమల్దకల్,శ్రీస్వయంభూలక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని కర్నూల్ జిల్లా ఆదోని కలెక్టర్,మునిని. వెంకటేశ్వర్లుబృందందర్శించుకొనిప్రత్యేకపూజలునిర్వహించారు. వీరికి ఆలయ అర్చకులుఘనంగాస్వాగతంపలికిదేవాలయంలోపూజలునిర్వహించారు. అనంతరం దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావువారికిశేషవస్త్రంతో స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.

## విద్యుత్ షాక్ గురై మేక మృతి

**ప్రజా గొంతుక న్యూస్/మంథని/జూన్ 23**



మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన కూకట్ల కుమార్ లింగయ్య సంబంధించిన మేక విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది.ఆదివారం శాస్త్రులపల్లి శివారులో గొర్రెలు మేకలు మేత మెస్తుండగా శాస్త్రులపల్లి ఫిడర్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద వైర్ కు తగిలి విద్యుత్ షాక్ గురై మేక అక్కడిక్కడే మృతి చెందిదని ప్రభుత్వం నుండి నష్ట పరిహారం ఇప్పించి ఆదుకోవాలని బాధితుడు విద్యుత్ అధికారులను కోరారు.

## మృతిని కుటుంబానికి బియ్యం అందజేత



**ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.**

బచ్చన్నపేట మండలం లోని పోచన్నపేట గ్రామం లో ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన బండ బిక్షపతి కుటుంబానికి పోచన్నపేట శ్రీ మల్లికార్జున యూత్ అసోసియేషన్ సభ్యులు 50 కిలోల బియ్యన్ని అందించారు, అనంతరం యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ,గ్రామం లో పేద వర్గాల అభ్యున్నతి కి మా యూత్ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని, మరియు భవిష్యత్తు లో గ్రామ అభివృద్ధి కి కూడా మా యూత్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.కార్యక్రమం లో తుప్పతి కరుణాకర్, రెంట కళ్యాణ్, పరిదే భాస్కర్, బండి సందీప్,బండి ప్రవీణ్, పరిదే సిద్దులు, పరిదే కనక రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన జంగిటి విద్యానాథ్



**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం, కొన్నె గ్రామంలో మేడోజు వడ్ల చంద్రయ్య మరణించగా వారి కుటుంబానికి అండగా నిలబడి ఉంటామని ధైర్యం చెప్పి,5000రూపాయలు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు జంగిటివిద్యనాథ్ , పట్టణ అధ్యక్షుడు మహాత్మ చారి ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా అడగగానే సహాయం చేసిన జంగిటివిద్యనాథ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .గుత్తి సిద్ధిరాములు కొంక కనకరాజు పిట్టల ఇస్తారి వడ్ల నరసయ్య వంచ వెంకట్ రెడ్డి వంచ నరసింహారెడ్డి సాయం చేయడం జరిగింది.

## ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న ఎఫ్ ఆర్ ఓ

**ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు**



లిఅడవి పంది మాంసాన్ని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకొని కేసు నమోదు చేసిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్.బోనకల్ మండలంలోని చొప్పాకట్లపాలెం గ్రామ శివారులో అడవిపంది మాంసాన్ని గుర్తించటం జరిగింది. నిందితులుగా ఇద్దరినీ అదుపులో తీసుకొని కేసు నమోదు చేయటం జరిగింది 1.వెంకన్న, %ం/శీ%. ముత్తయ్య , గ్రామం :నాగులవంచ 2.మొగిలి అద్దయ్య, %ం/శీ%. గోపయ్య, గ్రామం :చిరునోమూల

ఈ కార్యక్రమంలో యఫ్ ఆర్ ఓ మధిర శ్రీమతి విజయం లక్ష్మి, డి వై ఆర్ ఓ శ్రీమతి వెంకట లక్ష్మి, సూరిబాబు యఫ్ బి ఓ బోనకల్, విజయ్, సురేష్, రాజేందర్ మరియు ఉపేంద్రయ్య బీట్ ఆఫీసర్లు పాల్గొనటం జరిగింది.

## పలు కార్యక్రమాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

లిమిరియాల వెంకటరమణ గుప్తా పుట్టినరోజు మరియు సూరం శెట్టి కిషోర్ వివాహ వార్షికోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా జన్మదిన వేడుకలను మరియు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్ వివాహ వార్షికోత్సవ వేడుకలను మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మున్సిపాలిటీ కౌన్సిలర్ మల్లాది వాసు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దార బాలరాజు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు నిడమనూరు వంశీకృష్ణ, బొమ్మ కంటి హరిబాబు మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జాకీర్ హుస్సేన్ మరియు వివిధ హెూదాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతు రుణమాఫీ గొప్ప నిర్ణయం...



కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య శ్రీరెడ్డి
ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం

తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శుక్రవారం రోజున జరిగిన మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఇచ్చిన మాట తప్పకుండా, కేబినెట్ సమావేశంలో ఆగష్టు 15వ తేది లోపు ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయుటకు ఆమోదం తెలుపడం పట్ల రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గత పదేళ్లలో నాలుగు విడుతల్లో రుణ మాఫీ చేస్తామని చెప్పి, రైతులకు పూర్తి స్థాయిలో మాఫీ చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని, ప్రభుత్వ నిర్ణయం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి,ఎంపి చామల్ల కిరణ్ కుమార్ రెడ్డికి, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళ మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,మాజీ సర్పంచి నల్లగోని కవిత,మహిళ నాయకులు వేణు వందన తదితరులు పాల్గొన్నారు

## యూనివర్సల్ కిడ్జ్ స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 17,వార్డులో వ్యవసాయ మార్కెట్ వెనకాల కానుగుల సత్యవతి వెంకటయ్య

యూనివర్సల్ కిడ్జ్ స్కూల్ ప్రారంభించడం జరిగినది. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా స్కూల్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్, కొయ్యడ సైదులు, పోలోజు శ్రీధర్ బాబు, గోపగాని లక్ష్మణ్, శ్రీమతి కామిషెట్టి శైలజ భాస్కర్, ఉబ్బు వెంకటయ్య, అంతటి బాలరాజు,బొడిగె బాలక్రిష్ణ,నాయకులు నాయకులు మాజీ ఎంపిపి చిక్కనరసింహ, చింతల సాయిలు, యెజాస్,ఎండి ఖలీల్, రాకేష్ రెడ్డి, రాఘవేందర్, శ్రీశైలం, వీరమల్ల సత్తయ్య, అంజయ్య పాల్గొన్నారు.

## సింగిల్ విండో కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ ధర్నా

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రం లో సింగిల్ విండో చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు చింతల దామోదర్ రెడ్డి నీ అక్రమంగా సస్పెన్షన్ చేసి కాంగ్రెస్ డైరెక్టర్ ను చైర్మన్ గా చేయడాన్ని వ్యతిరేకిస్తు సింగిల్ విండోకార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిర్కంటి నిరంజన్ గౌడ్ మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్లు దుబ్బాక శశిధర్ రెడ్డి దొడ్డి శ్రీశైలం పబ్బతి వెంకటేష్ దౌడీ బాలరాజ్ పాంగోతు సుర గుండెబోయిన రూపమా మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు ఢిల్లీ మాధవరెడ్డి ఆల్మాస్పేట కృష్ణ గుండెబోయిన వెంకటేష్ సుర్వి మల్లేష్ మాజీ సర్పంచ్ దయాకర్ చారి ఉడుగు మల్లేష్ గౌడ్ మాజీ చైర్మన్ ఉప్పు కృష్ణ కొత్త పర్వతాలు సుర్కంటి రాంరెడ్డి తూర్పునూరి మల్లేష్ పర్ని శ్రీధర్ రెడ్డి వెంకట్రాంరెడ్డి విజయ్ కూర గంటి రాజు లక్ష్మయ్య మల్లారెడ్డి పవన్ శ్రీకాంత్ ఆంజనేయులు బాతు రాజు మహేష్ లింగస్వామి శంకర్ రెడ్డియాదయ్య జనార్దన్ రెడ్డి రమేష్ ఆకాష్ రెడ్డి గణేష్ సుందర్ వరుణ్ నాగరాజు.

# కార్మిక చట్టాలను రద్దు చేస్తున్న పాలకులపై కార్మికులు పోరాడాలి

### -సివై పుల్లయ్య పిలుపు.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు










ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను పాలకులు పెట్టుబడి దారి వర్గాల ఒత్తిడిలకు తలొగ్గి రద్దు చేయడానికి పన్నుతున్నకుట్రలపట్ల వ్యతిరేకంగా కార్మిక వర్గం సంఘటితంగా పోరాడాలని హక్కుల నిలబెట్టుకోవాలని సిపి ఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు సి వై పుల్లయ్య పిలుపునిచ్చారు. వైరాలోలో అమరుడు వి కిరణ్ నగర్( విక్రమ్ భవన్ )లో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు ) వైరా ఏరియా ఐదవ మహాసభ ఏరియా నాయకులు ఎలదండి బాబు అధ్యక్షతన జరిగింది. హాజరైన కార్మిక ప్రతినిధులు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించినారు. ఈ సందర్భంగా సి వై పుల్లయ్య మాట్లాడుతూ సంఘటిత అసంఘటిత కార్మిక వర్గాన్ని పెట్టుబడి దారి వర్గాలకు, పరిశ్రమల యాజమాన్యాలకు కట్టు బానిసలుగా మార్చటానికి, పోరాటాలు చేయకుండా నిరోధించడానికి పాలకులుకుట్రలు పన్ని కార్మిక చట్టాలను రద్దుకు పూను కుంటున్నారని తీవ్రంగా విమర్శించారు. కార్మికులకు ఎలాంటి చట్ట బద్ధమైన హక్కులు లేకుండా చేయడం పాలకులు తమ ప్రభు భక్తిని నిరూపించుకుంటున్నారని, యాజమాన్యాల, వ్యాపార వర్గాల దయా దాక్షిణ్యాలపై ఆధారపడే ల విధానాలను రూపొందిస్తున్నారని ఆయన విమర్శించారు. పాలకులు ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ ప్రభుత్వ రంగాన్ని గో రికడుతున్నారని, ప్రభుత్వ రంగాలను బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతూ దేశ సంపదను దోచిపెడుతున్నారని, పెట్టుబడిదారుల అభివృద్ధి దేశ అభివృద్ధిగా ప్రచారం చేయడం దుర్మార్గమైనదని ఆయన విమర్శించారు. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న కారల్ మార్క్స్ సిద్ధాంతానికి కట్టుబడి కార్మిక వర్గం చైతన్యవంతంగా పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మోడీ అధికారంలో ఉన్నప్పుడు సంవత్సరానికి యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తననీ ప ది సంవత్సరాల కాలంలో మోసం చేశాడని ఇప్పటికైనా యువత మోడీ చేస్తున్న మోసాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 90 శాతం సంపద పదిమంది వద్ద, పది శాతం సంపద 90 మంది వద్ద ఉన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ కార్మిక చట్టాలను పూర్తిగా రద్దుచేసి ప్రైవేట్ రంగానికి అధికారాలు ఇచ్చి ప్రభుత్వ ఆస్తులను దోచిపెడతాడని, షేర్ మార్కెట్ కుంభకోణం నీట్ పరీక్ష పేపర్ల కుంభకోణం అవినీతి మంత్రులను ప్రోత్సహించటం నరేంద్ర మోడీ దిన చర్యగా పెట్టుకున్నాడని ఆ విమర్శించారు. వికసిత భారత్,వెలుగుతున్న భారత్,80% రేషన్ బియ్యం తింటున్న ప్రజలను అభివృద్ధి చెందిన వారీగా చెప్పుకోవటం సిగ్గుచేటు అన్నారు. ఐ యఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వం నుండి గాని యాజమాన్యాల నుండి గాని ప్రమాదం పొంచి ఉన్నదని, కార్మికుల యొక్క రక్త మాంసాలను కరిగించి ధనరాశులను పోగేసి ఇస్తుంటే కార్మికులను ఏమాత్రం కూడా గౌరవించకుండా దోపిడీ చేయటం పెట్టుబడిదారీ సమాజం యొక్క లక్షణంగా కొనసాగుతుందని విమర్శించారు. కార్మికులు కష్టపడి ఉత్పత్తి తీసి పెట్టుబడుదారుల యొక్క జేబులు నింపుతుంటే కార్మికులను మాత్రం హీనంగా చూడటం దుర్మార్గమైనదని ఆయన విమర్శించారు. కార్మిక వర్గం సంఘటితంగా పోరాటాలు నిర్వహించి హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్ మాట్లాడుతూ మోడీ కెసిఆర్ యువతకు నిరుద్యోగాన్ని బహుమానంగా ఇచ్చినారని విమర్శించారు. ఇంటికో ఉద్యోగం, ఉద్యోగాలజాతర కొనసాగిస్తానని మోసం చేశారని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం అన్ని రకాల ప్రమాదాల నుండి కార్మికులను రక్షించుకొనుటకు కొత్త చట్టాల రూపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి కే అర్జున్ రావు, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు. మహాసభ ప్రారంభానికి మహాసభల సూచికంగా ఐ ఎఫ్ టి యు జెండాను ఎలదండి బాబు ఆవిష్కరించారు. గద్దల సహదేవ వక్త లను వేదిక మీదకి ఆహ్వానించారు. అనంతరం ఐఎఫ్టియు వైరా కమిటీని 17 మందితో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బండారు భద్రయ్య, ఉపాధ్యక్షుడిగా రాచబంటి రామారావు, కార్యదర్శిగా ఎలదండి బాబు, సహాయ కార్యదర్శిగా గద్దల సహదేవ కోశాధికారిగా కంచర్ల రాజు మరో 12 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య మృతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఆదివాసీ తెగల కథలలో వినిపించే "కంచుమేళం-కంచుతాళం" వాయిద్యం ఆగిపోయింది. కంచుమేళం - కంచుతాళం వాయించే కళాకారుల్లో చిట్టచివరి వాడిగా గుర్తింపు తెచ్చుకున్న సకిని రాంచంద్రయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తీవ్ర అస్వస్థతకు గురైయ్యారు. ఆదివారం స్వగృహంలో చివరి శ్వాస విడిచారు. ఆదివాసీ ముద్దు బిడ్డగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకొని "కంచుమేళంకంచుతాళం" వాయిద్యం వాయిస్తూ అనేక అవార్డులను ఆయన సొంతం చేసుకున్నారు. 2022లో అప్పటి రాష్ట్రపతి రామనాథ్ కోవిద్ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు కూడా అందుకున్నారు.కంచుమేళంకంచుతాళం" వాయిద్యంలో దక్షిణ భారతదేశం నుంచి ఈ అత్యున్నత అవార్డును అందుకున్న ఏకైక వ్యక్తిగా సకిని రాంచంద్రయ్య కావడం గమనార్హం. మేడారం జాత ప్రధాన ఘట్టమైన చిలకలగుట్ట నుంచి సమ్మక్కను గద్దెలపైకి తరలించే సమయంలో కీలకంగా వ్యవహరించే వ్యక్తిగా గుర్తింపు తెచుకున్నాడు.ఆదివాసీ బిడ్డగా "కంచుమేళం-కంచుతాళం" వాయిద్యం వాయిస్తూ ఆదివాసీ కట్టు,బొట్టు,కథలు వినిపిస్తూ రాష్ట్రంలో ఎందరినో ఆర్చర్యపరిచారు. తెలంగాణ రాష్ట్రం గత ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం రాంచంద్రయ్యను ఎంతో అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున గత ముఖ్యమంత్రి కేసీఆర్ సకిని రాంచంద్రయ్యకు కోటి రూపాయల నజరానా.జిల్లా కేంద్రంలో 426 గజాల ఇంటిస్థలం కూడా కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించినందుకు ఎంతో సంతోష పడ్డారు. కానీ ఆ సంతోషం మూనాళ్ల ముచ్చటగానే మిగిలిపోయింది. గత ప్రభుత్వ హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి ఎన్నో సార్లు వినతిపత్రం కూడా అందజేశారు.

### విఠాయిపల్లి హనుమాన్ దేవాలయంలోప్రత్యేక

# పూజలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి





కల్వకుర్తి నియోజకవర్గం (ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు)కార్యక్రమంలో
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారుగత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు దేవాలయానికి2,00,000/-(రెండు లక్షల) ఖర్చుతో పెయిటింగ్ పనులు పూర్తిఆమనగల్ మున్సిపాలిటీ హనుమాన్ దేవాలయంలో
స్థానిక నాయకులు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు,%ణజజ% వైస్ ప్రెసిడెంట్ సుంకిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి గారు.స్వామి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది,ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.హనుమాన్ దేవాలయానికి పెయింటింగ్ పనుల నిమిత్తం రూ.2,00,000/-( రెండు లక్షల) రూపాయలు విరాళంగా ప్రకటించి పెయింటింగ్ పనులు పూర్తి చేయడం జరిగింది.దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు.అలాగే స్థానికులు,ఆలయ పూజారి తదితరులు బిఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో %ణజజ% వైస్ ప్రెసిడెంట్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి గారితో పాటుస్థానిక నాయకులు కౌన్సిలర్ రాములు,జగదేశ్వరాచారీఅంజయ్య,శ్రీనివాస్ రెడ్డి,వెంకటరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీరాములు,శ్రీనివాస్ రెడ్డి,నరేందర్ గౌడ్,యువజన నాయకులు రఘవెందర్,మల్లయ్య,అభినవ్ రెడ్డి,కొండల్ రెడ్డి,రమేష్ నాయక్,రమేష్ గౌడ్,కొండల్ యాదవ్,రఘు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుల పంటల బీమా పథకాన్ని అందిస్తాం...

**- శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు వెల్లడించారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీకి క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద స్థానిక రైతులు మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు.

అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ..

ఆగస్టు 15లోగా రైతులందరికీ రూ.2 లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రతిపాదనలు సిద్ధం చేసిందని చెప్పారు.రుణమాఫీతో పాటు ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుల పంటల బీమా పథకాన్ని అమలు చేయబోతున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న పంటల బీమా కోసం రైతు నయా పైసా చెల్లించకుండానే పంటల బీమా పథకం అమలు కానున్నదని స్పష్టం చేశారు. వర్షాకాలం పండించే సన్న వడ్లకు మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ చెల్లిస్తామని తెలిపారు. పది సంవత్సరాలు క్రితం తెలంగాణ పేరిట అధికారంలోకి వచ్చిన కేసీఆర్ సర్కార్ విడతల వారీగా రుణమాఫీ తప్ప ఏక కాలంలో 2లక్షల రైతు రుణమాఫీ చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కుడా ఏక కాలంలో 2లక్షల రైతు రుణమాఫీ చేయలేదని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తన రాజీనామా పత్రాన్ని రెడీ చేసుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయరమణ రావు సూచించారు. రైతుల రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ





చేస్తోందని,సవాల్?ను హరీశ్ నిలబెట్టుకోవాలని అన్నారు.రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రూ.500కు వంటగ్యాస్ సిలిండర్,రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం, మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణం వంటి హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తూ గతంలో వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్నారు. రైతన్నలను రుణ విముక్తి చేస్తూ ఏకకాల రుణమాఫీకి శ్రీకారం చుడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జెడ్పీటీసీ, పట్టణ కౌన్సిలర్లు, రైతులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్ యుఐ కాంగ్రెస్ అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## 'కల్కి' టికెట్లు విడుదల. నిమిషాల్లో థియేటర్లు అన్ని హౌస్ ఫుల్





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ప్రభాస్ అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్న 'కల్కి టికెట్ల బుకింగ్ ప్రారంభం అయింది. బుక్ మై షో లో ఆన్లైన్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. అయితే బుకింగ్ మొదలైన నిమిషాల్లో చాలా థియేటర్లుహౌస్ ఫుల్ అయ్యాయి. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈనెల27న ప్రపంచం మొత్తం విడుదల కానుంది.

## రామచంద్రయ్య మృతికి డిసిసి అధ్యక్షులు పొదేం సంతాపం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలానికి చెందిన పద్మశ్రీ అవార్డ్ గ్రహీత సకిని రామచంద్రయ్య అనారోగ్యంతో వారి స్వగృహంలో మృతి చెందడం పట్ల తెలంగా

పొదేం వీరయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



ప్రజా గొంతుక న్యూస్,

మంచిర్యాల నియోజకవర్గం: మంచిర్యాల జిల్లా పరిసర ప్రాంత ప్రజలకు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం రాజస్థాన్ ఔషధాలయ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆయుర్వేద వైద్యులుఎం యు. ఆర్. స్వామి సాయి ప్రసన్న ఫిజియోథెరపీ క్లినిక్ సున్నపుబట్టీవాడా మంచిర్యాల హైవే దగ్గరలో ఉన్న ఆయుర్వేద నిలయంలొ రోగిని పరీక్షించి మోకాళ్ళు, కీళ్ల నొప్పులకు మరియు అస్తమా మానిపించుట వారం రోజులకు సరిపడా ఆయుర్వేద మందులను ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. వైద్యుడు స్వామి మాట్లాడుతూ.

ప్రతినెలా చివరి ఆదివారం సాయి ప్రసన్న మేడికల్ %డ% పిజియో తెరఫీ క్లినిక్ చున్నము బట్టి మంచిర్యాల యందు ఉచితంగా రోగులను పరిక్షించి ఆయుర్వేద మందులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు.

## మైసమ్మ తల్లికి ప్రతేక పూజలు

**- కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వాల్యా నాయక్**

ప్రజాగొంతుక,చౌడాపూర్:



**చౌడాపూర్ మండల పరిధిలోనీ గుబ్బడితండా సమీపంలో వెలసిన శ్రీ శ్రీ మైసమ్మ తల్లికి ఆదివారం గుబ్బడితండా,హిర్లవాగుతండా,సీత్య నాయక్ తాండ ట్రాక్టర్ల యజమానులు అమ్మవారికి బోనం చేసి మేక పోతులను బలించడం జరిగింది.అలాగే అమ్మవారికి రైతులకు సకాలంలో వర్షాలు పడి పంటలు బాగా పండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చెయ్యడం జరిగింది.తండవాసులను అమ్మవారు సుఖ సంతోషాలతో చూడాలని మొక్కడం జరిగింది.ట్రాక్టర్ డ్రైవర్లు వచ్చిన భక్తులకి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు వాల్యా నాయక్,మాజీ సర్పంచ్ రాజు,గణేష్,నిల్య నాయక్,కిషన్ నాయక్, ట్రాక్టర్ డ్రైవర్లు,చందర్ నాయక్, బాలు నాయక్,వి దశరథ్ నాయక్,జె దశరథ్ నాయక్, రాహుల్ నాయక్,రమేష్ నాయక్, పెంట్యానాయక్,దేవిజ నాయక్, భీమ్లా నాయక్,ప్రకాష్ నాయక్,మూత్య నాయక్, బాలు నాయక్,హరిచంద్రర్ నాయక్, కమ్య్య నాయక్,తాండవాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.**

## శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

సుల్తానాబాద్ మున్సిపాలిటీ లో బిజెపి అధ్వర్యంలో డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగాభారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ పిలుపు మేరకు పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జీ, బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ కేంద్రం బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్వర్యంలో డాక్టర్. శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిధాన్ దివాస్ (వర్ధంతి) కార్యక్రమమును సుల్తానాబాద్ మున్సిపాలిటీలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, 1901జూలై 6న జన్మించిన శ్యాంప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడు, 1951లో భారతీయ జన సంఘ్ పార్టీనీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడు. హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందినాడని అన్నారు కలకత్తా విశ్వవిద్యాలయం కులపతిగా పనిచేసిన అశుతోష్ ముఖర్జీ కుమారుడైన శ్యాంప్రసాద్ ముఖర్జీ కోల్‌కత్త లోనే ఉన్నత విద్యాభ్యాసం అభ్యసించి ప్రారంభంలో కాంగ్రెస్ వాదిగానే రాజకీయ జీవితం ఆరంభించాడు. స్వాతంత్ర్యానికి పూర్వం జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వంలో పరిశ్రమల మంత్రిగా పనిచేశాడు. 1949లో ఢిల్లీ ఒప్పందానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నుంచి తప్పుకొని అక్టోబర్ 21, 1951న జనసంఘ్ పార్టీని స్థాపించి, ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా మే 23,1953న మరణించే వరకు కొనసాగిన శ్యాంప్రసాద్ ముఖర్జీ కి నివాళు లు అర్పించారు .ఈ కార్యక్రమములో సుల్తానాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శి గజభింకర్ పవన్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బుర్ర సతీష్ గౌడ్, పట్టణ కార్యదర్శి పోచంపల్లి ఈశ్వర్, సీనియర్ నాయకులు మెండ శంకరయ్య, వైద్య లక్ష్మణ్, దేవసాని లచ్చయ్య, గసిగంటి నాగరాజు, వైద్య శివకృష్ణ, గజభింకర్ గణేష్, గుడ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా.వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి

**- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గంట్ల సునీల్**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**



రాష్ట్రంలో త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో నాగర్ కర్నూల్ జిల్లా డిసిసి ప్రెసిడెంట్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గంట్ల సునీల్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల నల్లమల్ల ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాలు పరిపాలించిన ఈ నల్లమల్ల అచ్చంపేట ప్రాంతానికి అడ్డం పెట్టుకొని దోచుకున్నారని ఆయన అన్నారు.త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిగురు వంశీకృష్ణకు మంత్రి పదవి ఇచ్చి అచ్చంపేట ప్రాంతం అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వానికి ఆయన కోరారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణలో రాజకీయం

ప్రజా గొంతుకన్యూస్ // భీమదేవరపల్లి



కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేసిన జడ్పీ చైర్మన్

మైక్ తీసుకొని జెడ్పీ చైర్మన్ ను పంపించిన కాంగ్రెస్ నాయకులుహనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ లో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ లో గలాటా చోటుచేసుకుంది. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, జడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్ హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం పై జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ పలు విమర్శలు చేయడంతో మంత్రి పొన్నం, జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ కు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఇది రాజకీయ సభ కాదని, అంబేద్కర్ సభలో రాజకీయాలు మాట్లాడవద్దని సెలవిచ్చారు. జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ నుండి మైక్ లాక్కొని ప్రసంగాన్ని ముగించారు. దీంతో తీవ్రంగా మండిపడ్డ జడ్పీ చైర్మన్ ఈ సభలో కూర్చోవాల్సిన అవసరం మాకు లేదని అన్నారు. సభలో గందరగోళ పరిస్థితిని అదుపు చేసేందుకు ప్రయత్నించిన పోలీసులు ఆయనను అక్కడి నుండి కిందకు దింపి పంపించారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ప్రచారాలు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సభలో రాజకీయాలు మాట్లాడి ఆందోళనకు కారణమైన జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు గజ్జల సురేష్ డిమాండ్ చేశారు.

## నస్పూర్ లోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన డిసిసి అధ్యక్షురాలు సురేఖ



ప్రజా గొంతుక న్యూస్,

మంచిర్యాల నియోజకవర్గం, నస్పూర్: మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఎన్నికలకు ముందు పాదయాత్రలో భాగంగా గడపగడప కార్యక్రమం నిర్వహించినప్పుడు వరద ప్రభావిత ప్రాంతాలైన 18 వ వార్డు అల్లూరి సీతారామరాజు నగర్, 21వ వార్డు, 7వ వార్డు జాన్సీ నగర్, 10వ వార్డు వినూత్న కాలనీ ప్రజలు గతంలో వర్షాకాలంలో వరద నీళ్లు ఇళ్లలోకి వచ్చి వారు పడుతున్న ఇబ్బందులు సురేఖకి చెప్పడం జరిగింది. ఆ ఇబ్బందులను నోట్ బుక్ లో వ్రాసుకున్న సురేఖ వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా ఆ ఇబ్బందులను గుర్తుంచుకొని ఈరోజు నస్పూర్ మున్సిపల్ కమిషనర్ ని, చైర్మన్ వేణుని, మునిసిపల్ ఏఈ మధుని, స్థానిక వార్డు నాయకులను, కౌన్సిలర్లను పిలిపించి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న.. పైన పేర్కొన్న వరద ప్రభావిత ప్రాంతాలకు సురేఖ స్వయంగా వెళ్లి పై సమస్యలను త్వరగా పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను హెచ్చరించడంతో పాటు ప్రజలకు అండగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఉంటారని వారికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో 18, 21,7,10 వ వార్డులకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మంచిర్యాల వ్యవసాయ మార్కెట్ పాలక మండలి ప్రమాణస్వీకారం

ప్రజా గొంతుక న్యూస్,



మంచిర్యాల నియోజకవర్గం: మంచిర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలి ప్రమాణస్వీకారం కార్యక్రమంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఆదివారం పద్మనాయక ఫంక్షన్ హాలులో ప్రమాణస్వీకారం మహోత్సవం ఏర్పాటు చేశారు. రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు పాలకమండలి సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. చైర్మన్ గా పయ్యావుల పద్మ - ముని, వైస్ చైర్మన్ గా బండారి సుధాకర్, డైరెక్టర్ లుగా తాజమ్ముల్, శ్రీనివాస్, సావిత్రి, రమేష్ నాయక్, సతీష్, సత్యనారాయణ, సంతోష్, లింగయ్య, మల్లేష్, జనార్ధన్, కుమార్ జాజు, ఆర్. మహేష్, రామారావు డైరెక్టర్ లుగా ప్రమాణస్వీకారం చేశారు. పాలక మండలి సభ్యులను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అభినందించారు. నిబద్ధత తో పని చేసే కార్యకర్తలకు కాంగ్రెస్ విలువ, పదవులు ఇస్తుందని ప్రేమ్ సాగర్ రావు అన్నారు. రైతుల అభ్యున్నతి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## చెట్టు పైనుండి పడి వ్యక్తి మృతి

**వలిగొండ జూన్ 23 ప్రజా గొంతుక ప్రతినిధి**



వలిగొండ మండలంలోని ఏదుళ్ళగూడెం. గ్రామానికి చెందిన కొలను.మోహన్ రెడ్డి టేకుల సోమవారం గ్రామ శివారులో అల్లనేరేడు పండ్లు కోయడానికి వెళ్లి .ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి జారిపడి మృతి చెందాడు కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై డి. మహేందర్ తెలిపారు

## రైతులు జర జాగ్రత



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం. ఆదివారం రాత్రి దేవలమ్మ నాగవరం గ్రామంలోని తాళ్లలచెల్క లోని నాలుగు మోటర్ల కేబుల్ వైర్ దొంగలు కట్ చేసుకపోవటం జరిగింది.గ్రామానికి చెందిన బుషిరెడ్డి మల్లారెడ్డి వి రెండు మోటార్ల వైర్,వరకాంతం లింగారెడ్డి ది ఒక మోటార్ వైర్,పినింటి బుచ్చిరెడ్డి ది ఒక మోటార్ వైర్ కట్ చేసుక పోవటం జరిగింది. ఇలాంటి అవాంఛనీయమైన కార్యక్రమాలు చేస్తున్న దొంగలను పట్టుకొని కఠినంగా శిక్షించాలని రైతులు కోరారు.రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.గురుతు తెలియని వారు వ్యవసాయ భూముల వద్దకు వచ్చి వైన్స్ తాగి అడ్డలు చేసుకొని బార్ ల కన్న ఎక్కువ మంది ఇక్కడే వుంటారనీ రైతులు పేర్కొన్నారు. కాబట్టి దీనికి బాద్యులు ఎవరైన సరే వారికి తగిన బుద్ధి చెప్పాలని ఉన్నత ఆదికారులను కోరారు.గ్రామం లోని రైతులు జాగ్రతగా ఉండలని సదరు రైతులు తోటి రైతులకు సూచించారు.

## సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం.



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

సిపిఎం పార్టీ మధిర మండల పట్టణ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు మొదటి రోజు తరగతులు ఆదివారం మధిర బోడెపూడి భవనంలో మొదటగా సిఐటియు కన్వీనర్ పడకండి మురళి జెండావిష్కరించి ప్రారంభించారు. అనంతరం ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్ గా మండవ ఫణీంద్ర కుమారి వ్యవహరించారు. ఉదయం వర్ధమాన రాజకీయం గురించి టీచర్ సుబ్బారావు, మధ్యాహ్నం మతం మతోన్మాదం గురించి పి .రవి బోధించారు. ఈ కార్యక్రమంలో శీలం నరసింహారావు, మంద సైదులు, తేలబ్రోలు రాధాకృష్ణ, రామ నరసయ్య,అనుమోలు భాస్కరరావు, పాటిబండ్ల వెంకటరావు, మద్దాల ప్రభాకర్, దిరిశాల జగన్మోహన్ రావు, ఆంజనేయులు, పెద్దబ్బాయి, పెంటి వెంకటరావు, శేషగిరిరావు, మధు, రామ కిషోర్, చారి మరియు ఫట్టణ మరియు రూరల్ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## ప్రజావాణి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి::
## ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.




ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 23: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించనున్నామని, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు. ఈ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు, 9 మండలాల తహసీల్దార్లు, ఎం పి. డి. ఓ. లు, ఎం.పి. ఓ.లు తప్పకుండా హాజరు కావాల్సిందిగా ఆయన ఆదేశించారు.

## తెలంగాణ ఉద్యమ కారులను,
# రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గుర్తించాలి

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా ఆదుకోవాలి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.




ములుగు జూన్ 23 : త్యాగాల పునాదుల మీద ఏర్పడిన స్వరాష్ట్రంలో, తెలంగాణ అనే పదం ఉచ్చరించని వారు భోగాలు అనుభవిస్తున్నారని, రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఫలాలను, రాజ్యాధికారాన్ని కూడా కొన్ని వర్గాలు మాత్రమే పొందుతు న్నారని, జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకులు మురారి బిక్షపతి అధ్యక్షతన జరిగిన జిల్లా ఉద్యమకారుల సమావేశంలో, రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసు, రాష్ట్ర నాయకులు జ్యోతి రెడ్డి పాల్గొన్న సమావేశంలో, డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై మాట్లాడుతూ స్వరాష్ట్రం సిద్ధించి పది సంవత్సరాలు గడిచినప్పటికీ ,రాష్ట్ర సాధన కోసం సర్వస్వం కోల్పోయి ఉద్యమం చేసిన ఉద్యమ కారులను ఇప్పటివరకు ఏ ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు. ఏ ఆశయాల కోసం తెలంగాణ ఉద్యమం జరిగిందో ఆ ఆశయాలు నెరవేర్చకపోవడం ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. నిధులు నీళ్లు నియామకాల పేరిట జరిగిన తెలంగాణ ఉద్యమం కొంతమందికి జేబులు నిండాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ప్రత్యేక ఫెడరేషన్ ద్వారా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులు అనేక కేసులతో జైల్లోకి పోయి ఆర్థికంగా నష్టపోయిన తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేకంగా పెన్షన్లు ఇవ్వాలని కోరారు. విద్యార్థి ఉద్యమకా రులను గుర్తించి, ప్రత్యేక రిజర్వేషన్ ద్వారా ఉద్యోగా లను కల్పించాలని డిమాండ్ చేశారు. స్వరాష్ట్రకాంక్షతో గడ్డి పర్క సైతం పోరాటం చేసిన ఈ నేలపై అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు, అనేక దందాలు రోజు రోజుకు పెరుగుతున్నా యని, వాటికి నిరోధించడానికి ప్రభుత్వం కృషి చేయాలని లేనిచో మరో ఉద్యమం వస్తుందని అన్నారు. ఉనికి, ఉపాధి కోసం కాకుండా ఉద్యమకారులు రాష్ట్ర వ్యాప్తంగా బలమైన వేదిక ద్వారా నిర్మాణం జరిపి తమ కార్యచరణతో రాష్ట్ర ప్రభుత్వాన్ని వివిధ పార్టీలను కదిలించాలని ఉద్యమ కారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర కమిటీ ఏడుకొండలు, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి, సీనియర్ ఉద్యమకారులు కూరేళ్ల రామాచారి, పెరక కోటే శ్వరరావు, పత్తి గోపాల్ రెడ్డి, సర్దార్ పాషా, ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపకులు బిక్షపతి గౌడ్, ఉద్యమకారులు దేగల సలేందర్, దుర్గం సోమయ్య, మలికంటి శంకర్, భాగ్య జిల్లాలోని అన్ని మండలాల నుంచి ఉద్యమ కారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మీడియా వాస్తవాలు రాయాలి: కేయూ దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్రం

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు జూన్ 23: ప్రపంచంలో మిగతా దేశాలతో పోలిస్తే భారతదేశంలో మీడియా చాలా వేగంగా ఎదుగుతుందని కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ వల్లాల రామచంద్రం అన్నారు. ఆదివారం దూరవిద్య కేంద్రంలోని జర్నలిజం (రెగ్యులర్) విభాగంలో 2022 -2024 విద్యా సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి కాకతీయ విశ్వవిద్యాలయం, జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.జర్నలిస్టులు సమాజంలో చోటు చేసుకున్న పరిణామాలను ఉన్నది ఉన్నట్టుగా రాయాలని సూచించారు.జర్నలిజం విద్యార్థులకు మీడియా యూనిట్ తో పాటు,స్పోకెన్ ఇంగ్లీష్ ల్యాబ్ తో పాటు, దూరవిద్య కేంద్రం గ్రంథాలయంలో వినియోగించు కునేలా, సంబంధిత దూర విద్యా కేంద్రం అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఇట్టి సౌకర్యాన్ని వినియోగించు కొని, జర్నలిజం విద్యార్థులు రేడియో పాటలను రికార్డు చేయడంతో పాటు ఎడిటింగ్ చేయడంతో పాటు, మీడియాలో వచ్చే వార్తలను కూడా రికార్డ్ చేసి ఎడిటింగ్ చేసేటువంటి ప్రక్రియలో మెలకువలను నేర్చుకోవా లన్నారు. ఈ దేశంలో జర్నలిస్టులకు సామాజిక బాధ్యత ఉందని, సమాజంలో జరిగే సంఘటనలు పరిణామా లను ఆకలింపు చేసుకొని వాస్తవాల ప్రతిపాదికన వార్తలు రాయాలని అన్నారు. గొంతులేని వారి గొంతుకగా మీడియా పని చేయాలని, ఆచార్య రామచంద్రం అన్నారు. కేయూ , జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ జర్నలిజం ఇప్పుడు కొంతమంది పెట్టుబడిదారుల చేతుల్లో ఉందని,కొన్ని మీడియా సంస్థలు పెట్టుబడికి కట్టు కథల వార్తలు రాస్తున్నా యని నిశితంగా విమర్శించారు. జర్నలిజం కోర్స్ ఎంచుకున్న విద్యార్థులు అదృష్టవంతులని సమాజం పట్ల జర్నలిస్టుల నిషిత దృష్టి ఉంటుందన్నారు. ఇంగ్లీష్ కమ్యూనికేషన్ ఉన్న జర్నలిజం విద్యార్థులకు మీడియా సంస్థల్లో ఉద్యోగాలు వస్తున్నాయని, ప్రతి సంవత్సరం 15 మంది విద్యార్థులకు ప్లేస్ మెంట్ లభిస్తుందని కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విద్యార్థులకు గతంతో పోలిస్తే ఇప్పుడు ఉద్యోగ అవకాశాలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్నాయని, జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ చెప్పారు. రెగ్యులర్ దూరవిద్య కేంద్రాల్లో కూడా జర్నలిజం కోర్సులలో అడ్మిషన్లు పెరిగాయన్నారు. దూరవిద్యా కేంద్రం ఆధీనంలో ఉన్న మీడియా యూనిట్, స్పోకెన్ ఇంగ్లీష్ ల్యాబ్, గ్రంథాలయం లను జర్నలిజం రెగ్యులర్ విద్యార్థులు వినియోగించేలా అనుమతి ఇచ్చినందుకు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్రం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నరసింహా రాములు, డాక్టర్ డి.శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ వంగాల సుధాకర్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, దూరవిద్యా కేంద్రం ఫ్యాకల్టీ మోటె చిరంజీవి, విద్యార్థి నాయకులు సురేష్,మానస,శివకృష్ణ,అన్నపూర్ణ తో పాటు మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు కర్ర పత్రం విడుదల



జులై 14-15 షాద్‌నగర్ లో జరిగే సభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు అశాన్నగారి భుజంగారేడ్డి పిలుపు

ఆసరా పెన్షన్, చేయూత పెన్షన్ పెంపు ఇంకెప్పుడు?

6 నెలలు గడుస్తున్నా పెన్షన్ పెంపు ఊసే ఎత్తని రాష్ట్ర ప్రభుత్వం

పెన్షన్ పెంపు సాధన కోసం ఉద్యమానికి ఆసరా, చేయూత లబ్ధిదారులు సిద్ధం కావాలి

ఎన్పి ఆర్డి జిల్లా కమిటీ పిలుపు

ప్రజా గొంతుక /షాద్ నగర్

ఆసరా పెన్షన్, చేయూత పెన్షన్ పెంపు ఇంకెప్పుడని,6 నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పెంపు ఊసేఎత్తడం లేదని,పెన్షన్ పెంపు అమలు కోసం ఉద్యమానికి ఆసరా, చేయూత లబ్ధిదారులు సిద్ధం కావాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ పిలుపునిస్తుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఆసరా పెన్షన్, చేయూత పెన్షన్ పథకం ప్రవేశ పెట్టి గతంలో అమలులో ఉన్న పెన్షన్స్ (2000,4000)ను అధికారంలోకి రాగానే 4000,6000లకు పెంచి అమలు చేస్తామని హామీ ఇచ్చారు.2024 జనవరి నెల నుండే ఆసరా, చేయూత పెన్షన్ పథకాన్ని అమలు చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి 6 నెలలు గడుస్తున్నా ఎలాంటి స్పందన లేదు.పెరిగిన పెన్షన్స్ ఎప్పటినుండి వస్తాయో నానీ ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నిరాశనే మిగులుతుంది.సొసైటీ ఫర్ ఎలిమినేషన్ అఫ్ రూరల్ పావర్టీ(%ూజు=ూ%),డిపార్ట్మెంట్ అఫ్ రూరల్ డెవలప్మెంట్ తెలంగాణ ప్రభుత్వం లెక్కల ప్రకారం జూన్ నాటికి వృద్ధులు 16,36,604 మంది, వితంతువులు 15,73,050మంది, వికలాంగులు 5,14,422 మంది, నేత కార్మికులు 37,296మంది, గీత కార్మికులు 65,668 మంది,%ఎ×ఎ% 36396 మంది,ఫైలేరియా 18041మంది, బీడీ కార్మికులు 4,24,834మంది, ఒంటరి మహిళలు 1,43,456 మందికి మొత్తం రాష్ట్రంలో 9రకాల పెన్షన్స్ 44,49,767 మందికి వస్తున్నవి. 2023 డిసెంబర్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజపాలనలో పెన్షన్స్ కోసం సుమారు 24.84 లక్షల మంది కొత్తగా దరఖాస్తూ చేసుకున్నారని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. ప్రజపాలనలో దరఖాస్తూ చేసిన 24.84 లక్షల మంది 6 నెలల నుండి కొత్త పెన్షన్స్ కోసం ఎదురుచూస్తున్నరు.ప్రతి నెల 5వ తేదీలోపు ఆసరా పెన్షన్స్ లబ్ధిదారులకు చెల్లించాలని ఉత్తర్వులు ఉన్నప్పటికీ, ప్రతి నెల చివరి వారంలో చెల్లించడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2014 నుండి ప్రతి సంవత్సరం

2, 3 నెలలు పెన్షన్స్ పెండింగ్ లో ఉంటున్నవి. పెండింగ్ లో లేకుండా రెగ్యులర్ గా పెన్షన్స్ చెల్లించే విదంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 2024 జనవరి నుండే పెరిగిన పెన్షన్స్ చెల్లించే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.జులైలో ఇచ్చే పెన్షన్స్ పెరిగిన పెన్షన్ ఇవ్వాలి. జనవరి నుండి జూన్ వరకు ఏరియర్స్ కలిపి జులై నెలలో పెన్షన్ చెల్లించాలి.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెన్షన్స్ పెంచాలని లేని యెడల జిల్లా వ్యాపితంగా ఉద్యమం చేస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా కమిటీ హెచ్చరిస్తూంది.

ఈ కార్యక్రమంలో అప్పరేడ్డిగుడ సర్పంచ్ జే.కే.నర్సింహ్మాలు ,జిల్లా ప్రదాన కార్యదర్శి జేర్కొని రాజు ,జిల్లా సహాయ కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్, షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షురాలు అబ్బ సంతోష, చేగురి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు సమావేశలకు వెళ్తున్న కేంద్ర మంత్రులను కలిసిన

# బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్





ప్రజా గొంతుక రంగారెడ్డి జిల్లా బ్యూరో :

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీలో బిజెపి నాయకులు ఆదివారం శంషాబాద్ అంతర్జాతీయ ఎయిర్పోర్టులో పార్లమెంటు సమావేశాలకు తరలి వెళ్తున్న కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి బండి సంజయ్ లను మర్యాదపూర్వకంగా కలిసిన శంషాబాద్ బిజెపి నాయకులు కేంద్ర మంత్రులను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ అభివృద్ధికి ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హుక్కా నిర్వహిస్తున్న వారిపై పోలీసుల దాడి...

ఘట్కేసర్ 23 జూన్

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అవుషాపూర్ గ్రామంలో శ్రీ చైతన్య కళాశాల దగ్గర్లో ఉన్న "ది కాంటినెంట్ ఫామ్ హౌస్" లో పుట్టినరోజు వేడుకలలో, మద్యంతోపాటు అక్రమంగా హుక్కా మత్తు పానీయములు నిర్వహిస్తున్నారని, స్థానికుల సమాచారం మేరకు, మల్కాజ్గిరి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పర్మిషన్తో, ఘట్కేసర్ పోలీస్ అధికారులు "ది కాంటినెంట్ ఫామ్ హౌస్" పై దాడి నిర్వహించారు.

పోలీసుల దాడిలో, సౌరవ్ గుప్తా(36), అతని తల్లి శశి గుప్తా (68), వాళ్లు ఏర్పాటు చేసిన పుట్టినరోజు పార్టీకి ముంబైలో నివసిస్తున్న ఆమె సోదరులను ఆహ్వానించినట్లు వారు తెలిపారు. ఈ పార్టీలో మద్యం సేవించడం కొరకు పర్మిషన్ తీసుకుని, అక్రమంగా హుక్కా ఏర్పాటు చేయడం చూసి, హుక్కా కు సంబంధించిన, హుక్కా పాత్రలు14, హుక్కా పైపులు14, హుక్కా ఫిల్టర్లు ఒక ప్యాకెట్ లో 30 చొప్పున, బొగ్గు ఒక ప్యాకెట్ లో 40 ముక్కల చొప్పున ఉన్న ప్యాకెట్లతోపాటు ఒక్క హీటర్. హుక్కా నిర్వహిస్తున్న రాజా, సరోజ్ (మేనేజర్), ఆకాష్ గుప్తా (ది కాంటినెంట్ ఫామ్ హౌస్ యజమాని)ని అధికారులు సమక్షంలో పంచనామా నిర్వహించి. ఏ1-ఏ4, హుక్కాకు సంభందించిన సామాన్లు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి, నిందితుల పై కేసు నమోదు చేశారు.



